పేదల అభ్యున్నతే జగనన్న ధ్యేయం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి
- పలు గ్రామాల్లో విస్తృత పర్యటన
- జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవాలని పిలుపు



నిడిగల్లులో సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

తాడిమర్రి: పేదల అభ్యున్నతే సీఎం జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నార్శింపల్లి, నిడిగల్లు, ఆత్మకూరు గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి విస్తృత పర్యటన చేపట్టారు. ఇంటింటా తిరుగుతూ పేదల సంక్షేమ కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత టీడీపీ హయాంలో సామాజిక భద్రత పింఛన్ పొందుతున్న వారు మృతి చెందితేనే మరొక కొత్త పింఛన్ మంజూరు అయ్యేదని తెలిపారు. అంతే కాక జన్మభూమి కమిటీ సభ్యులు సిఫారస్ చేస్తే అది కూడా కేవలం టీడీపీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే పింఛన్ ఇచ్చే వారన్నారు. ఆనాటి దుర్భరమైన పరిస్థితులకు జగనన్న ప్రభుత్వం చెల్లుచీటి పలికిందన్నారు. రాజకీయ నాయకులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా కుల మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సామాజిక భద్రత పింఛన్లు, పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పథకాలు కొనసాగాలన్నా.. మరింత అభివృద్ధి కావాలన్నా మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందాయని పిలుపునిచ్చారు. త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్లు అల్లే సాయినాథ్‌రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, నార్శింపల్లి, ఆత్మకూరు సర్పంచులు నారాయణ స్వామి, వెంకటనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణమనాయుడు, శంకర్‌రెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, గుజ్జల హనుమంతు, కాకర్ల నరేష్ చౌదరి, ఎంఎల్ నరసింహులు, అల్లే జగదానందరెడ్డి, తిమ్మారెడ్డి, దామోధర్‌రెడ్డి, అశ్వర్థరెడ్డి, నారాయణరెడ్డి, సల్లాపురం బాలరమణారెడ్డి, యలక శ్రీనివాసరెడ్డి, బాలం రాజశేఖర్‌రెడ్డి, పాటిల్ ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ సిద్దే మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్శింపల్లి పంచాయతీలో రూ.3.74 కోట్లతో అభివృద్ధి

తాడిమర్రి: గ్రామాల అభివృద్ధిని చేతల్లో చూపించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు. మండలంలోని నార్శింపల్లి, ఆత్మకూరు గ్రామాల్లో శుక్రవారం అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశంతో వందలాది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, సీసీ రోడ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రూ.43.60 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.23.90 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.20.80 లక్షలతో ఆరోగ్య కేంద్రం, రూ.87.01 లక్షలతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణం, రూ.84 లక్షలతో జలజీవన్ మిషన్ నిధులతో ట్యాంక్ నిర్మాణం, అలాగే నిడిగల్లులో రూ.42.50 లక్షలతో ట్యాంక్, పైపు లైన్ నిర్మాణం, రూ.25 లక్షల మండల పరిషత్ నిధులతో తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగినట్లు పేర్కొన్నారు. ఒక్క గ్రామ పంచాయతీలో రూ.3.74 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మండలంలోని పెద్దకోట్ల వద్ద కొండపై అదాని సంస్థ ద్వారా రూ.2,400 కోట్లతో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం, మాల్యవంతం నుంచి పార్నపల్లి వరకు రూ.7 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ తదితర పనులు చేపట్టినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ నాగరాజు, పీఆర్ ఇంజినీర్ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ లక్ష్మి, ఏపీఓ సంజీవరెడ్డి, ఏపీఎం సాంబశివుడు, డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణమనాయుడు, సర్పంచ్ నారాయణస్వామి, వైఎస్సార్ సీపీ యూత్ కన్వీనర్ సిద్దే మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నార్శింపల్లిలో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

క్లుప్తంగా

సీతారామస్వామి ఆలయానికి విరాళం



రూ.లక్ష విరాళంగా అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

తనకల్లు: మండల పరిధిలోని చీకటిమానిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న సీతారామస్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి చేతుల మీదుగా ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణానికి ఆర్థికంగా సహకరించిన ఎమ్మెల్యేకు ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తనకల్లు మార్కెట్‌యార్డ్ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, కదిరి ఎంపీపీ అమర్‌నాథ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం జగన్ మేలు మరువలేం



సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వలంటీర్లు

గాండ్లపెంట: ప్రభుత్వం తమ జీతాన్ని రూ.5,000 నుంచి రూ.5,750 పెంచడం హర్షణీయమని వలంటీర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయ పరిధిలో విధులు నిర్వహించే వలంటీర్లు సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సీఎం జగన్ మేలు మరువలేం అంటూ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతం జగన్‌మోహన్, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, సొసైటీ అధ్యక్షుడు ఎస్‌పీ హైదర్‌వలీ, నాయకులు మేకల నరసింహులు, వలంటీర్లు ఇక్బాల్, మజీద్, నటరాజ్, ఆజాద్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ట్యాబ్‌లను వినియోగించుకోండి



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

అమడగూరు: మండలంలోని పూలకుంటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ప్రజాప్రతినిధులు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు సులభతరంగా అర్థమవడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేస్తోందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శకుంతలమ్మ, సర్పంచ్ అర్పిత, సూర్యనారాయణరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అఖిల్ కుమార్‌కు అభినందనల వెల్లువ



ఎస్‌ఐగా ఎంపికైన అఖిల్ కుమార్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

బత్తలపల్లి: మండలంలోని మాల్యవంతం పంచాయతీ ఎం.చెర్లోపల్లికి చెందిన ఆలకుంట అఖిల్‌కుమార్ ఎస్‌ఐ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. శుక్రవారం బత్తలపల్లిలో అఖిల్‌కుమార్‌ను తెలుగురైతు మాజీ అధ్యక్షుడు ఎం.చెర్లోపల్లి గ్రామానికి చెందిన ముద్దపాటి వెంకటచౌదరి, జయరాంనాయుడు, నందకిషోర్, జగన్మోహన్, కాటమయ్య తదితరులు అభినందించారు. రాయలసీమ జోన్‌లో ఏడవ ర్యాంకు సాధించడం హర్షణీయమన్నారు. ఆలకుంట లక్ష్మీనారాయణ, లక్ష్మీదేవి దంపతుల రెండో కుమారుడు ఆలకుంట అఖిల్‌కుమార్ ప్రస్తుతం పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోనే ఉద్యోగం చేస్తూ ఎస్‌ఐ పరీక్షలకు సన్నద్ధమయ్యారని తెలిపారు.

బీజేవైఎం యువ మోర్చా అధ్యక్షుడిగా ఉదయ్ కిరణ్

కదిరి టౌన్: బీజేవైఎం యువ మోర్చా కదిరి టౌన్ ప్రెసిడెంట్‌గా జట్టి ఉదయ్ కిరణ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. టౌన్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు వంశీకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంపికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, తలుపుల గంగాధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

నేడు శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ

పుట్టపర్తి: బుక్కపట్నం తేరు కూడలిలో శనివారం శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ ఉంటుందని నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

ప్రీ క్రిస్మస్ సందడి



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

ధర్మవరం: స్థానిక పీసీఎంఆర్ పాఠశాలలో శుక్రవారం ప్రీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. క్రిస్మస్ తాత, మేరీ వేషధారణలో చిన్నారులు అలరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్, డైరెక్టర్ రూప రాజాకృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. రూపరాజా పీసీఎంఆర్ పాఠశాలలో జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సైన్స్‌ఫేర్ నిర్వహించారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

ధర్మవరం: పట్టణంలోని సాయినగర్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లో శుక్రవారం లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న వైద్యురాలు శ్వేత పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన పెంచుకోండి



జెండా ఊపి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌డీఓ భాగ్యరేఖ

ప్రశాంతి నిలయం: యువత తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకుని దేశ భవిష్యత్తును నిర్ణయించాల్సిన అవసరం ఉందని ఆర్‌డీఓ భాగ్యరేఖ పేర్కొన్నారు. సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎస్‌వీఈఈపీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్విజ్, పాటల పోటీలు, వీడియో మేకింగ్, పోస్టర్ డిజైన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. జాతీయ సేవా పతక అవార్డు గ్రహీత, సామాజిక కార్యకర్త బిసాతి భరత్ ఓటు హక్కు వినియోగంపై వివరించారు. అనంతరం జెండా ఊపి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ యాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సెంథిల్ కుమార్ పాల్గొన్నారు.

పుట్టపర్తి: ఓటర్లందరూ ఈవీఎంలపై అవగాహన పెంచుకోవాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ అన్నారు. శుక్రవారం బుక్కపట్నం తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీప్యాట్‌ల పనితీరును వివరించారు. ఇందులో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే సిబ్బందికి ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తామన్నారు.

గాండ్లపెంట: రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఆయా రూట్ అధికారులతో పాటు సెక్టోరియల్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. సెక్టోరియల్–16కు సంబంధించిన అధికారిణి అరుణకుమారి, తహసీల్దార్ హమీద్‌బాషా, ఎస్‌ఐ వెంకటనారాయణ, హెచ్‌సీ రామయ్య మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు, జీనులకుంట, కొట్లపల్లి, తూపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లోని వసతులపై ఆరా తీశారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. మండలంలో నాలుగు రూట్లలో నలుగురు సెక్టోరియల్ అధికారులను ఏర్పాటు చేసి 24 పోలింగ్ కేంద్రాలతో పాటు తమ పరిధిలోని ఉన్న తనకల్లు మండలంలోని రాసినేపల్లి 245 పోలింగ్ కేంద్రంలో వసతులు కల్పిస్తామన్నారు.

ఓటింగ్‌పై అవగాహన

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును ఏ విధంగా ఉపయోగించుకోవాలన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రమేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, డీఏఓ కతిజున్‌కుబ్రా ఓటింగ్ యంత్ర పరికరాలైన కంట్రోల్ యూనిట్, బ్యాలెట్, యూనిట్, వీవీపాట్‌లపై అవగాహన కల్పించారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు

- ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి



ఆర్బీకేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి

కదిరి అర్బన్: ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకు చేర్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామంలోనే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని యర్రదొడ్డిలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వెల్నెస్‌సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయానికి ఉపయుక్తంగా ఉండేందుకు రైతు భరోసా కేంద్రాలు నిర్మించారని పేర్కొన్నారు. అలాగే ప్రజారోగ్యం కాపాడేందుకు వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రజలకు అవసరమయ్యే అన్ని ప్రభుత్వ సేవలు గ్రామాల్లోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం మినరల్ వాటర్ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, సర్పంచ్ తోట లక్ష్మి, నాయకులు మధుకర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, ఎంపీడీఓ అంజనప్ప పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

కదిరి అర్బన్: మండల పరిధిలోని యర్రదొడ్డి గంగమ్మ ఆలయ నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.1.25 కోట్లతో ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆలయంలో అన్ని సౌకర్యాలు కల్పించి, భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు కల సాకారం

కదిరి అర్బన్: మండల పరిధిలోని యర్రదొడ్డి గ్రామం నుంచి జాతీయ రహదారి వరకూ రూ.70 లక్షల వ్యయంతో నిర్మించిన తారు రోడ్డును శుక్రవారం ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా రోడ్డు సౌకర్యం నోచుకోని గ్రామాలకు సైతం తమ ప్రభుత్వంలో రహదారి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో సుమారు 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లు వేశామన్నారు. రోడ్డు సౌకర్యం కల్పించడంతో నేడు ప్రతి గ్రామానికి 108, 104 వాహనాలు వెళ్తున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, సర్పంచ్ తోట లక్ష్మి, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి ఏర్పాట్ల పరిశీలన

కదిరిటౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి వేడుకలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి శుక్రవారం పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఖాద్రీ ఆలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

అవగాహనతోనే మోసాల నియంత్రణ



మాట్లాడుతున్న డీపీటీఓ మధుసూదన్

పుట్టపర్తి టౌన్: వినియోదారులు తమ హక్కులను తెలుసుకున్నప్పుడే మోసాలు అరికట్టవచ్చని జిల్లా ప్రజా రవాణాధికారి మధుసూదన్, వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాబయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో జాతీయ వినియోగదారుల రక్షణ దినోత్సవం వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినియోదారులు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి మోసపోతే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు 2019 చట్టాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు వాటిపై ఉన్న ఎమ్మార్పీకే కొనుగోలు చేయాలన్నారు. ఆర్టీసీ, పోస్టల్, విద్యుత్, ఫోన్ ఇలా చాలా రకాల సేవలపై కూడా ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. డిపో మేనేజర్ ఇనాయతుల్లా, ఎస్టీఐ పెద్దన్న, మనిమాల, డాక్టర్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రామానుజన్ సేవలు అమూల్యం




తలుపులలో గణిత నమూనాల ప్రదర్శన



నల్లమాడ మండలం రెడ్డిపల్లి పాఠశాలలో గణిత ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

నల్లమాడ: రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం జంషీద్ ఆధ్వర్యంలో శుక్రవారం గణిత దినోత్సవం నిర్వహించారు. ముందుగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలు ప్రదర్శించారు. అనంతరం గణిత శాస్త్ర ఉపాధ్యాయులు సుధాకర్, ప్రతాప్‌ను సిబ్బంది దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఉపాధ్యాయులు లక్ష్మన్న, లక్ష్మీనారాయణ, సోమశేఖర్, అయూబ్ బాషా, ఫైరోజ్ బాషా, శ్రీనివాసులు, యాసిన్, బాబునాయక్, చంద్రశేఖర్, వీవీఎన్ దేవి, పోతులయ్య, పీడీ మారుతి, రవీంద్రనాయక్, శివలక్ష్మీదేవి, కళావతి, మంజు పాల్గొన్నారు.

కాకతీయ విద్యానికేతన్‌లో..



ధర్మవరంలో 1729 ఆకృతిలో కూర్చున్న కాకతీయ విద్యానికేతన్ విద్యార్థులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్‌లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి కాకతీయ విద్యానికేతన్ ఫౌండర్ రామిరెడ్డి, కరస్పాండెంట్ నిర్మలా జయచంద్రారెడ్డి నివాళులర్పించారు. విద్యార్థులు రామానుజన్ మ్యాజిక్ స్క్వేర్ సంఖ్య అయిన 1729 అంకెల ఆకారంలో, వృత్తాకారం, త్రిభుజాకారం, దీర్ఘ చతురస్ర ఆకారాల్లో కూర్చొని నివాళులర్పించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కాకతీయ విద్యానికేతన్ పాఠశాల డైరెక్టర్లు సూర్యప్రకాష్‌రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

తలుపుల: మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు శంకరన్న ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి జరుపుకున్నారు. విద్యార్థులు గణిత నమూనాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. హెచ్‌ఎం మాట్లాడుతూ.. శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గణిత ఫేర్‌లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శివనారాయణ, చంద్రశేఖర్, భాస్కర్‌రెడ్డి, సుకన్య, దివాకర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ చాంద్‌బాషా, ప్రిన్సిపాల్ ఫణికుమార్ సమక్షంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అధ్యాపకురాలు చంద్రిక పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన అవసరం



బహుమతులు అందజేస్తున్న ఎంవీఐ వరప్రసాద్

కదిరి అర్బన్: రహదారి భద్రతపై విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండాలని కదిరి ఎంవీఐ వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కుటాగుళ్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్ రాజు ఆధ్వర్యంలో రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ.. మీ ఇంట్లో తల్లిదండ్రులు, చుట్టు పక్కల వారు ద్విచక్రవాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చైతన్య పరచాలన్నారు. కారు నడిపేటపుడు సీట్‌బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకూడదని సూచించారు. రహదారి భద్రతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోండి



న్యూట్రిషన్‌పై అవగాహన కల్పిస్తున్న కేశవులు

బత్తలపల్లి: నేడు మనం తీసుకుంటున్న ఆహారమే మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రతి వ్యక్తి వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్నాడని ఇండియన్ అకాడమీ పీడియాట్రిక్ అధ్యక్షుడు కె.కేశవులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు న్యూట్రిషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నది అందరికీ తెలిసినా, దానిని అనుసరించడం లేదన్నారు. ఇప్పటికైనా ఈ అంశాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్‌నాయక్, ఆర్డీటీ చిన్నపిల్లల ఆసుపత్రి బాధ్యుడు డాక్టర్ దశరథ్, సోషల్ వర్కర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణం

నల్లమాడ/పుట్టపర్తి టౌన్: పార్లమెంట్‌పై దాడి ఘటనను ప్రశ్నించినందుకు ఏకంగా 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నల్లమాడ అధ్యక్షుడు పఠాన్ గౌస్‌బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అలాగే పుట్టపర్తి పట్టణం గణేష్ కూడలిలో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు చలపతి, ఆంజనేయులు, గౌస్లాజం, పుట్లగంగాద్రి, పోతులరాజు గంగాద్రి, షాజహాన్, వెంకటేష్, సీపీఎం మండల కార్యదర్శి గోవిందు, నాయకులు జనార్దన, నంజప్ప, శివప్ప, రమణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా అశ్వర్థ నారాయణ

ధర్మవరం అర్బన్: కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ధర్మవరానికి చెందిన రంగన అశ్వర్థనారాయణ ఎంపికయ్యారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధిష్టానం నుంచి వచ్చిన ఉత్తర్వులను వేదపండితుల చేత అందుకున్నారు. ఈ సందర్భంగా అశ్వర్థనారాయణ మాట్లాడుతూ.. చేనేత అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం కదిరి గేటు వద్ద ఉన్న చేనేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మదరసా స్థలంలో చదును పనులు



జేసీబీతో పనులు చేయిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు ఉన్న మదరసా స్థలాన్ని శుక్రవారం వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.బత్తల హరిప్రసాద్ జేసీబీతో చదును చేయించారు. ఇటీవల సీఎం జగన్ జన్మదినం సందర్భంగా మదరసా పరిసరాలను శుభ్రం చేయించాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు డా.బత్తల వెంకటరమణను విద్యార్థులు కోరారు. అందుకు స్పందించిన ఆయన జేసీబీతో పరిసరాలను శుభ్రం చేయించారు.